www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 20 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8


# మాయమైపోతున్న మనలోని మనిషి

**-పెరుగుతున్న హింసా ప్రవృత్తి**
**-ఆర్థిక సంబంధాల మధ్య బలహీనపడుతున్న రక్తసంబంధాలు**



మానవ సంబంధాలు రాను రాను బలహీనపడి ఆర్థిక సంబంధాలే ప్రధానమవుతున్నాయి. రక్త సంబంధాలు, ఆస్తి గోడవలు, ఆరాచకాలకు అడ్డు రావడం లేదు. పవిత్రమైన ప్రేమ దారితప్పి హింసనే కోరుకుంటుంది. నిత్యం సమాజంలో జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే మనలోని మనిషి మాయమైపోయాడేమో అనిపిస్తుంది. ఎదుటి వాడు బాధపడుతుంటే మన కండ్ల వెంట కారే కన్నీరు డబ్బు, మద్యం మత్తుకు ఇంకిపోయిందేమో. లోపలి సానుభూతి భావన చచ్చిపోయిందేమో కానీ ఎదుటి వారి బాధలను, కష్టాలను ఆస్వాదించే రోజులు వచ్చాయి. ఎదుటి వాడు దాడి చేస్తేనో, ప్రమాదానికి గురై విలవిలలాడుతుంటే ప్రాణం కాపాడాలన్న భావన స్థానే విభిన్న కోణాల్లో ఆఖరి క్షణాల్లో కొట్టు మిట్టాడుతున్న తీరు సెల్‌ఫోన్‌లో బంధించి వికృత ఆనందం పొందుతున్నారు. సాటి మనిషికి సాయపడాలన్న ఆలోచన చచ్చిపోయి అది చేస్తే మనకు వచ్చింది ఏమిటి అన్న భావన పురుడు పోసుకుని కరోనా కంటే వేగంగా ప్రతి మనిషిని ఆవహిస్తుంది. దాడులు, హత్యలు, ఆత్మహత్యలు, వెలివేతలు, బయటకు గెంటివేయటాలు దేనికి సంకేతాలుగా మారుతున్నాయి. క్షమించడం అన్న పదం దైనందిన జీవితం నుంచి కనుమరుగవుతుంది. కోట్ల ఆస్తి వారసత్వంగా ఇచ్చిన తాత సంపాదించి ఏర్పాటు చేసిన సంస్థకు తనను యండి చేయలేదని తాతను హతమార్చాడో ఓ మనవడు, తండ్రి చనిపోతే వారసత్వంగా ఉద్యోగం వస్తుందని తెలుసుకున్న తన మూడో కొడుకు



తండ్రిని హతమార్చి దాని నుంచి తప్పించుకునేందుకు మరింత దిగజారాడు. కని పెంచిన తల్లిదండ్రులు ఆస్తిని తనను కాదని తన సోదరికిచ్చిందని కడ చూపుకు రాకుండా అంతిమ సంస్కారాలకు రాకుండా రక్తసంబంధాన్ని చంపేస్తున్నాడు. అన్నను అడ్డుతొలగించుకుంటే మొత్తం ఆస్తి తన పరం అవుతుందని నిత్యం ఆహార పదార్థాల్లో



మత్తు ఇచ్చి సోదరుడు నానా ఇబ్బందులు పడుతుంటే వికృత ఆనందం పొందాడు తప్ప మరో ఆలోచన చేయలేదు. పైన మొత్తం ఘటనలను పరిశీలిస్తే మొత్తం ఆర్థిక సంబంధాల నేపథ్యంలో జరిగినవే. ప్రేమ పవిత్రమైంది. నిజమైన ప్రేమ ఎదుటి వారి క్షేమాన్ని కోరుకుంటుందని అంటున్నారు. ఎక్కడ ఉన్నా ఏమై పోయినా నీ సుఖం కోరుకున్న అనే రోజులు పోయి నాకు దక్కనిది ఎవరికి దక్కకూడదన్న ఆలోచనతో హింసా ప్రవృత్తి చోటు చేసుకుంటుంది. ఆ క్రమంలోనే యాసిడ్ దాడులు, హత్యలు చోటు చేసుకుంటున్నాయి. సహనం మానవ జీవితం నుండి క్రమేపి తప్పుకుంటూ పగ, ప్రతీకారం దిన దిన ప్రవర్ధమానమవుతుంది. క్షమించడం అన్న పదానికి స్థానం లేకుండాపోతుంది. ఏదో జరిగిపోయిందనుకుని సర్దుకుపోదామనే భావన లేకుండాపోతుంది. మొత్తంగా మనిషి ఆహార్యం అలవాట్లలోనే కాదు ఆలోచనలోనూ మార్పు వస్తుంది. కష్టమొచ్చినా, సంతోషమొచ్చినా రెండింటికి మద్యం సేవించడమే మందు అనుకుంటున్నాడు. అన్ని కలగలిసి మనలోని మనిషి మాయమైపోతున్నాడు. సమాజ మార్పు, చైతన్యం, సంక్షేమం వీటితో పాటే మాయమైపోతున్న మనిషిని మళ్లీ బతికించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మానవీయ కోణంతో దూరమవుతున్న మానవ సంబంధాలను మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు ప్రారంభం కావాలి. లేకపోతే ఈ సమాజాన్ని మరో కోణంలో చూడాల్సి ఉంది. తస్మాత్ జాగ్రత్త.

-ప్రజాపక్షం/ఖమ్మం

# ముమ్మాటికీ ప్రజావ్యతిరేక బడ్జెట్టే..



**- పద్దులపై కేంద్రం పునరాలోచన చేయాలి**
**- ప్రజలు, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్‌లో చేర్చాలి**
**- కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తే ఊరుకోం**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని**
**- జిల్లా కేంద్రంలో వామపక్షాల నిరసన**

**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ముమ్మాటికీ ప్రజావ్యతిరేకంగా ఉందని, ఇది పేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేది కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్షాల జాతీయకమిటీ పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శనగా నినాదాల తో బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రవేశపెట్టాలన్నారు. కార్పోరేట్లకు, సంపన్న వర్గాలకు మేలు చేసే పద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

# వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**-చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**
**-ప్రభుత్వ కార్యాలయాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి**
**-సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక

మిగతా 2లో..

# ఆర్అండ్‌బి స్థలం.. పంట కాలువ కబ్జా..!

**- గదులు నిర్మాణం చేసుకొని కిరాయికిచ్చుకుంటున్న వైనం**
**- ఆ షాపుల్లోని వ్యర్థాలతో కలుషితమవుతున్న నీళ్లు, వెదజల్లుతున్న దుర్గంధం**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**
**- చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖలు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలో గల సత్యనారాయపురంలో ఆర్అండ్‌బి స్థలంతో పాటు పంట కాల్వ కబ్జాకు గురవుతున్నాయి. ఆక్రమణదారులు గదులను ఏర్పాటు చేసి యాథచ్ఛగా రెంట్లకు ఇచ్చుకుంటున్నారు. ఇందులో నుంచి వస్తున్న వ్యర్థాలతో నీరు కలుషితమై దుర్గంధం వెదజల్లుతుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఖమ్మం, కొరవి రహదారిపై షాపులు ఉండటంతో గ్రామంలోని ప్రధాన రహదారి గుండా వచ్చే వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ అర్అండ్‌బి,ఇరిగేషన్‌శాఖల అధికారులు తొలగింపులో మినిమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు

మిగతా 2లో..


# ముమ్మాటికీ ప్రజావ్యతిరేక బడ్జెట్టే..

**(మొదటిపేజీ తరువాయి)** రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. పద్దుల్లో విద్యా, వైద్య రంగాలను నిర్వీర్యం చేశారని, సామాన్యులు, పేదలకు, వెనుకబడిన వర్గాలను కేంద్రం విస్మరించిందని, పద్ధతిలేని ఈ బడ్జెట్‌ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అన్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పన్నుల భారాన్ని మోపారని మండిపడ్డారు. కేంద్రానికి వస్తున్న రాబడిలో 95 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది 3 శాతం మాత్రమే అన్నారు. దేశంలో ఉన్న 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపదన పన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వాలని, బీమా రంగంలో ఎస్‌డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రైవేటీ కరణకు స్వస్తి పలకాలని అన్నారు. ఉపాధిహామి పథకానికి నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం , విద్యా,వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో మార్పులు చేయకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, ఎన్‌డి చంద్రన్న వర్గం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎన్‌డి మాస్‌లైన్ జిల్లా నాయులు పి సతీష్ ఈ ఆందోళనను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, రత్నకుమారి, ఫహీం, లక్కిబాలరాజు, కే బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందకూరి నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి , జే సీతారామయ్య, ఉ, అలీ ఉద్దీన్, ఎం రాజశేఖర్, నక్క లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి స్థలం.. పంట కాలువ కబ్జా..!

**(మొదటిపేజీ తరువాయి)**

న్నాయి. అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్థులు ఫిర్యాదును సైతం అందజేశారు.


Date 16/02/2025
Thanking you sir

**కబ్జాకు గురవుతున్న పంట కాల్వ...**

రైతుల పొలాలకు సాగర్ నుంచి నీటినందించే కాల్వ యథేచ్ఛగా కబ్జాకు గురవుతుంది. పల్లెగూడెం నుంచి వచ్చే ఈ కాలువ కింద రెడ్డిపల్లి, సత్యనారాయపురంలో గల పంట పొలాలకు సాగవుతాయి. కబ్జాకు గురవుతుండటంతో నీరందండం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గదుల నిర్మాణం చేసి ఏర్పాటు చేసిన షాపులలోని వ్యర్థాలు అందులో కలుస్తుండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్న దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. కలుషితమైన నీటితో సాగుచేసిన పంటలకు అడ్డంకిగా మారిందని పేర్కొంటున్నారు. అక్కడి బావులు, మోటార్లలోకి ఆ నీరు చేరి కలుషితమైన నీటి తాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆర్అండ్‌బి స్థలం కబ్జా...**

ఆక్రమణదారులు ఓ పక్క పంట కాల్వ మరోపక్క ఆర్అండ్‌బి స్థలాన్ని సైతం కబ్జా చేశారు. అందులో గదులను ఏర్పాటు చేసుకొని అద్దెక్కిచ్చుకుంటున్నారు. ఇవి ఖమ్మంకొరవి రహదారికి పక్కనే ఉండడంతో సత్యనారాయణపురంలో నుంచి వచ్చే గ్రామస్థులకు తీవ్ర అడ్డంకిగా మారాయి.అక్కడి ప్రధానరోడ్డు నుంచి రహదారిపైకి వచ్చే క్రమంలో నిర్మాణాలు అడ్డుగా ఉండి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వారితో పాటు కాలి నడకన వచ్చే వృద్ధులు, మహిళలు, విద్యార్థులకు అక్కడి పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నాయి. రహదారికి కూత వేటుదూరంలో ఉండడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు దిగేందుకు స్థలం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో పలు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయి. అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**పోలీసులకు ఫిర్యాదు చేస్తాం : ఇరిగేషన్ ఏఈ, మందీప్**

గ్రామస్థుల ఫిర్యాదు మేరకు అక్కడ జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించాను. నిర్మాణాలు ఏర్పటు చేసుకున్న వారు తమకు పట్టా ఉందని పేర్కొన్నారు. దీనిపై రెవిన్యూకు రాయగా...ఇది ఫేక్ పట్టా అని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసి ఆక్రమణలు తొలగింపు చేపిస్తాను. దీనిపై కమిషనర్ వివరణ కోరగా...ఆక్రమణలు ఉంటే ఇరిగేషన్, రెవినూ, పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని గతేడాది 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్‌డివో, రెవెన్యూ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజు వారి కూలీలు, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికుల వివరాలను సేకరించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ తగిలే హైరిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పంట కొనుగోళ్ల నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. అవసరమైన టెంట్లు, త్రాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసీల్దార్, మున్సిపల్, ఎంపిడివో కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బస్టాఫ్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు వడదెబ్బ బారీనపడకుండా జాగ్రత్తలు వహించాలని, వారి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారుల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉండాలన్నారు. వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేవిధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్‌వాడీ భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ,పోలీస్, ఆరోగ్య శాఖాధికారులు సమావేశాలు నిర్వహిస్తూ



వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ముఖ్యమైన కూడళ్లు, ఆటో స్టాండ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఆర్టిసి శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటకు రావడం, వడగాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి అంశాలను ప్రజలకు తెలపాలన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనే దానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. అనంతరం వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిసిపి నరేష్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్, డిపివో ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, అడిషనల్ డిఆర్‌డివో నూరుద్దీన్, జిల్లా పశు సంవర్థక శాఖాధికారి కె. వెంకటనారాయణ, విద్యాశాఖ సిఎంవో రాజశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**-హెల్ప్‌లైన్ నెం. 1098పై విస్తృత ప్రచారం**

**-సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రైమాసిక పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల స్థాయిలో తప్పనిసరిగా చైల్డ్ ప్రొటెక్షన్ సంబంధించి సమావేశాలు జరగాలని, దీనికి సంబంధించి తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హైస్కూల్ పిల్లలకు సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలపై సడెన్‌గా గీతలు ఉండటం, ఎవరితో కలవక పోవడం వంటి లక్షణాలు ఉంటే వారు దాడికి గురవ్వడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 1098 చైల్డ్‌లైన్ నెంబర్‌కు వచ్చే సమాచారం పూర్తి స్థాయిలో గోప్యంగా ఉంటుందని, చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్‌కు వచ్చే ఫోన్‌లు వెంటనే రిసీవ్ చేసుకోవాలన్నారు. ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందరికీ తెలిసేలా చూడాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినిలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ బాక్స్‌ను రెగ్యులర్‌గా మానిటర్ చేస్తూ వచ్చే ప్రతీ ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా మద్యం దుకాణం ఉంటే నివేదిక అందించాలని సంబంధిత దుకాణాన్ని తరలించకపోతే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిపి నరేష్‌కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిఎస్‌సి డివో కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, డిసిహెచ్ ఎస్. డా॥ రాజశేఖర్, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు గులాంగిరీ చేస్తున్న కేంద్రం

**- నిర్మలమ్మ బడ్జెట్‌లో సామాన్యులకు తీవ్ర అన్యాయం : కల్లూరి**



**ప్రజాపక్షం/చర్ల :** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు గులాంగిరీ చేసేలా ఉందని, సామాన్యులకు తీవ్ర అన్యాయం చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం చర్ల మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరనస కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ సామాన్యులు, రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా బడ్జెట్‌ను రూపొందించారని మండిపడ్డారు. దేశంలోని ఉన్న 200 మంది శతకోటీశ్వర్లుకు 4 శాతం పన్ను వేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర హామీ ప్రకటించాలని, బీమా రంగంలో వంద శాతం ఎస్‌డిఐ ఉపసహంరించుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కట్టబెట్టడం దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామి పథకానికి 50 శాతం వరకు నిధుల కేటాయింపులు పెంచి, పథకాన్ని పట్టణాలకు కూడా వర్తింపచేయాలన్నారు. అదే విధంగా స్కీం వర్కర్లుకు గౌరవవేతనంలో కేంద్ర వాటా పెంచాలని, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల భారాన్ని తగ్గించాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దును ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉధ్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మి నారాయణ, మడకం శ్రీను, ఎర్రం వెంకటేశ్వరరావు, కనితి శ్రీను, పొడియం సీతయ్య, నాగేశ్వరరావు, నర్సింహారావు, తేజ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, బాలాజీ, సమ్మక్క, భద్రకేళి, శ్యాం, వెంకటేశ్వర్లు, వర్మ, మాస్‌లైన్ నాయకులు దాసరి సాయన్న, చుక్కయ్య, సుజాత, సరళ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘురాంరెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండల కేంద్రంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసిన నాయకులు ఎంపీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

# ఎకరానికి రూ.50లక్షలు పరిహారం ఇవ్వాలి



## నాగపూర్ - అమరావతి భూనిర్వాసితుల డిమాండ్



**ప్రజాపక్షం/చింతకాని :** నాగపూర్అమరావతి నేషనల్ హైవే భూనిర్వాసిత రైతులతో ఖమ్మం ఆర్డీవో గరిడె నర్సింహారావు బుధవారం కొదుమూరులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ విలువైన భూములకు మార్కెట్ ధర కంటె తక్కువ పరిహారం ఇచ్చారని వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మట్లాడుతూ మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రైతుకు రూ.50లక్షలు ఇవ్వాలని, రైతులు పొలానికి వెళ్లడానికి అండర్ పాస్‌లు ఇవ్వాలని, సర్వీస్ రోడ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం తరుపున పెద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. స్పందించిన ఆర్డీవో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, నేషనల్ హైవేఅధికారులు, రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచిపుడి రవి, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు, రైతులు పెంట్యాల వెంకటేశ్వర్లు, నీరుడు గోవిందరావు, ఆవుల సైదులు, చిట్టిమోదు లింగయ్య, వీరబాబు, జె వెంకటేశ్వర్లు, అనుబోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** చత్రపతి శివాజీ జయంతి వేడుకలు చింతకాని మడంలం నాగులవంచ గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అనగాని రామారావు, కుందం అనంతరెడ్డి, కొరిపల్లి శ్రీను, చింతల రామారావు, పసుపులేటి శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# 22న జప్తు చేసిన రేషన్ బియ్యం వేలం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఈనెల 22న ఖమ్మంజిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జప్తు చేసిన రేషన్ బియ్యం వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం అర్బన్, రూరల్, ఏన్కూరు, వైరా, మధిర, నేలకొండపల్లి, సత్తుపల్లి, కల్లూరు మండల గిడ్డంగుల నందు వివిధ కేసుల్లో జప్తు చేసిన 771.969 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం నందు ఈనెల 22న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి వేలం పాట నందు జిఎస్టి లైసెన్స్ దారులు, డిస్టలరీలు, బేవరేజెస్ కంపెనీలు వారు మాత్రమే పాల్గొనాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనే వారు కలెక్టర్ పౌర సరఫరాల శాఖ ఖమ్మం పేరుపై ముందస్తుగా రూ.50వేల డిడిని సమర్పించాలన్నారు. డిస్టరీలు, బేవరేజెస్ వారు సంబంధిత శాఖచే జారీ చేసిన లైసెన్స్‌ను జత పర్చాలని సూచించారు. ఇట్టి వేలం పాటను ఏదైనా అనివార్య కారణాల వల్ల రద్దు చేయు అధికారం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఉందని ప్రకటనలో తెలిపారు.

# 22న హలీం హరీస్ దుకాణానికి వేలం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో హలీం, హరీస్ దుకాణం నిర్వహణకు ఈనెల 22న వేలం పాట నిర్వహించనున్నట్లు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే వేలంపాట నిబంధనలు అనుసరించి ఈ ఏడాది ఉర్దు ఘర్ షాదీఖానాలో హలీం, హరీస్ దుకాణాలకు ఈనెల 22న శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

# ఎల్లయ్య మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**-రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా కనీసం పరామర్శించని డిప్యూటీ సిఎం భట్టి**
**-మీడియా సమావేశంలో పెంట్యాల పుల్లయ్య**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన నేరసూల ఎల్లయ్య అనే గిరిజన రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎల్లయ్య మృతికి ప్రభుత్వమే బాధ్యతమే వహించాలని చింతకాని మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య డిమాండ్ చేశారు. తన సొంత నియోజక వర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క కనీసం పరామర్శించడం లేదని వారు ఆరోపించారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ ఎల్లయ్య మూడు ఎకరాల మాగాణి భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడని కాలువ ఆధారిత చివరి భూమి కావడంతో నీళ్లు సరిగ్గా రాకపోవడంతో వేసిన వరి ఎండిపోయిందన్నారు. అప్పటికే పెట్టుబడి క్రింద నాలుగు లక్షల రూపాయలు అప్పు చేశాడని భూ యజమానికి కౌలు కట్టాల్సి రావడంతో దిక్కుతోచని స్థితిలో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు తెలిపారు. ఇప్పటికే చింతకాని మండలంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా స్థానిక ఎంఎల్‌ఎ అయిన డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఇప్పటి వరకు కనీసం పరామర్శించ లేదని వారు తెలిపారు. ఎల్లయ్య చావుకు ప్రభుత్వమే బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మాజీ ఎంపిపి సామినేని హరి ప్రసాద్, చింతకాని మండల మాజీ వైస్ ఎంపిపి గురిజాల హన్మంత రావు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్, మండల నాయకులు శ్రీను, సచ్చు విజయ్, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పంట వివరాలను నమోదు చేయాలి



**ప్రజాపక్షం/ మధిర :** పకడ్బందీగా పంట వివరాలను నమోదు చేసి త్వరితగతిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణవిజయచంద్ర సూచించారు. బుధవారం మధిర మండలంలో జరుగుతున్న డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఈఓలు పంట నమోదు ఎటువంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, తద్వారా పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణాధికారులు అమృత, జిష్ణు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల మాట్లాడుతూ ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ ఖమ్మం ప్రజల అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఎంపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జన్మదిన కేక్‌ను అశ్వారావుపేట ఎంఎల్‌ఎ జారే ఆదినారాయణ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో, పెద్దతండా, కరుణగిరి మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, పద్మశ్రీ వనజీవి రామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, నాగండ్ల దీపక్ చౌదరి, మిక్కిలినేని నరేంద్ర, ఎండి ముస్తఫా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ 395వ జయంతి



**ప్రజాపక్షం/ మధిర :** భరతమాత ముద్దబిడ్డ, పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక టివిఎం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేవా సంఘ్ మధిర ఖండకార్య భట్ల పెరుమర్తి రాజేశ్వర్ విద్యార్థులకు మరాఠా యోధుడు శివాజీ మహారాజ్ జీవిత విశేషాలను వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ్‌సేవా సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ వర్కర్ల మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మధిర :** ఈ నెల 21న ఖమ్మంలోని నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను నిర్వహించనున్నట్లు, ఈ సభను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(టియుసిఐ అనుబంధం ) రాష్ట్ర కోశాధికారి వై.పుల్లయ్య వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మధిరలోని ధర్మన్న భవన్‌లో మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 3లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ వర్కర్లు పనిచేస్తున్నారని, ఒక్కరోజు పనులు ఆపివస్తే ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయి రాష్ట్రమే స్తంభించిపోతుందని అన్నారు. అలాంటి హమాలీ వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, హమాలీ వర్కర్ల హక్కులకు చట్టబద్దత కల్పించాలని, కూలీ రేట్లను పెంచాలని, వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు భద్రయ్య, ఎలదండి బాబు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలను విడుదల చేయండి



ప్రజాపక్షం/పెనుబల్లి: రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ ఉద్యోగుల యొక్క బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి.పి.టి.యు సభ్యత నమోదులో భాగంగా బుధవారం పెనుబల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క 5 డిఏలు బకాయిగా ఉన్నాయని, పిఆర్సి కమిటీ రిపోర్ట్ ఇచ్చిన నేటి వరకు అమలు కాలేదని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ తో కార్పొరేట్ ఆస్పత్రిలో నగదుహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరినీ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా వారి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, గౌరవాధ్యక్షులు జి.వి.రామారావు, పుట్టా శ్రీను, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/పెనుబల్లి: మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను అడిగి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. పరీక్షల్లోనూ మరియు పోటీ పరీక్షల్లోనూ మానసికంగా దృఢంగా ప్రిపేర్ కావాలని ఆకాంక్షించారు. పలు సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించి జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. మోడల్ టీచర్స్ మోడల్ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా కార్యక్రమాలను చేయాలని ఉద్బోధించారు. గతంలో కంటే పాఠశాల ఆవరణ విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయని ప్రిన్సిపల్ బి రూపస్ ను అభినందిస్తూ మరింత చొరవతో ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని సూచనలు సలహాలు అందించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణను శ్రద్ధగా అంకితభావంతో చేయాలని ఆకాంక్షించారు. మోడల్ స్కూల్ సిబ్బంది పరిచయం చేసుకొని మోడల్ స్కూల్ ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని తెలిపారు.

## నోముల లింగయ్య మృతి పట్ల సిపిఐ సంతాపం



ప్రజాపక్షం/ఖమ్మం : మణుగూరు మండలం రామా నుజవరం గ్రామానికి చెందిన సిపిఐ శాఖ కార్యదర్శి నోముల రవి తండ్రి నోముల లింగయ్య (60) మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ ఎంపిటిసి పాయం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, నోముల రవి, పులిగల్ల రమేష్ తదితరులు హాజరై ఎర్రజెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అప్పికట్ల బాలకృష్ణ మృతి పట్ల సంతాపం



ప్రజాపక్షం/జూలూరుపాడు: హమాలి వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పాపకొల్లు సీనియర్ నాయకులు అప్పికట్ల బాలకృష్ణ మృతి పట్ల సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి పార్థీవదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఆయన మృతి పట్ల సిపిఐ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నరాటి ప్రసాద్, కంచర్ల జమ్మలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ అధికారిగా వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/ఖమ్మం : అడ్రియాల ప్రాజెక్టు జనరల్ మేనేజర్ గా పని చేస్తూ సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ నియామకమైన కే.వెంకటేశ్వర్లు బుధవారమున సింగరేణి ప్రధాన కార్యాలయములోని డైరక్టర (ప్రాజెక్ట్స్ ప్లానింగ్ ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్ పిపి కే.వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

- పాల్వంచ అభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం
- సీపీఐ పాత సూరారం శాఖ మహాసభ.. నూతన కమిటీ ఎన్నిక





ప్రజాపక్షం /ఖమ్మం: పేద ప్రజలు, కష్ట జీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సీపీఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. బుధవారం మండల పరిధిలోని సూరారం గ్రామంలో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీపీఐది వందేళ్ల చరిత్ర అని, మరో వందేళ్లైనా చెక్కు చెదరుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సీపీఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సీపీఐకి దురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ పటిష్ట కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయితీలో సీపీఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా లింగంపల్లి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా సోడే మహేష్, గుగులోత్ నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, మన్యం వెంకటేశ్వర్లు, బోళ్ల కృష్ణ, జక్కుల లింగేశ్వర్, జక్కుల సత్యనారాయణ, గుగులోత్ భిక్షం, రమణ బోయిన వీరయ్య, లింగంపల్లి నాగేశ్వరరావు, రాకేష్, సాదినేని శివరామకృష్ణ, వెంకటనారాయణ,సీతారాములు,మహేష్,నరేష్ పాల్గొన్నారు.

# సంపన్నుల కోసం ప్రవేశపెట్టిన బిజెపి బడ్జెట్‌ను ప్రతిఘటించండి

వామపక్ష పార్టీల పిలుపు



ప్రజాపక్షం/జూలూరుపాడు: దేశంలో పెట్టుబడుదారుల కోసం కార్పొరేట్ శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ జూలూరుపాడు మండల కేంద్రంలో బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్, ప్రజా పంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజీ రమేష్, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ కార్పొరేటు శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది, కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల పొట్టగొట్టి సంపన్న వర్గాలకు రాయితులు కల్పించడం కోసం మోడీ, అమిత్ షా ఈ దేశాన్ని తెగనమ్ముతూ కార్పొరేటు శక్తులకు పూడిగం చేసే విధంగా దివాలా కోర్ విధానాలను బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేతలు ఘాటుగా ధ్వజమెత్తారు. సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యాలకు పెట్టుబడుదారుల కబంధ హస్తాల కింద దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ అమీషా కుట్రాలను ప్రజలు దేశవ్యాప్తంగా తిప్పి కొట్టాలని ప్రతిఘటించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు యలంకి మధు, షేక్ చాంద్ పాషా, వల్లమళ్ల సామేలు, గుడిమెట్ల సీతయ్య, బడుగు వీరాస్వామి, గార్లపాటి శివకృష్ణ, పాలెపు ప్రభాకర్, కొండహనుమంత్ రావు, ప్రజాపంథా నాయకులు రాయల సిద్ధు, సిపిఐ ఎంఎల్ నాయకులు కూరాకుల నరసింహ రావు, జాటోతు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీరుస్తున్న రాజా బావిని అభివృద్ధి చేయాలి



ప్రజాపక్షం/జూలూరుపాడు: స్థానిక పంచాయతీ పరిధిలో అద్భుతమైన సాంకేతిక నైపుణ్యంతో కాకతీయ కాలం నాటి అద్భుతమైన రాతి కట్టడం రాజా బావి ఉన్నది. అది ఇప్పుడు శిధిలవస్థలో ఉన్నది ఆ రాజాబావి ని అభివృద్ధి చేయాలి జూలూరుపాడు గ్రామ చివర్లో ఉన్న కాకతీయుల కాలం నాటి రాతి కట్టడమైన రాజాబావి అని ఈ గొప్ప నిర్మాణం కాకతీయుల కాలంలోనే చేపట్టారని ఇంత ఖ్యాతి ఉన్న రాజా బావి ఇప్పుడు శిథిలావస్థలో ఉండటం బాధాకరమైన విషయం అని ఆయన అన్నారు. రాజా బావి నీటిని గతంలో గ్రామ ప్రజలతో పాటు వివిధ పరిసర ప్రాంతాలలో నుండి ఈ నీటిని ఉపయోగించే వారిని, ఈ బావిని పట్టించుకోక ప్రస్తుతం బావి చుట్టూ ముళ్ళపొదలు పెరగటంతో పాటు పూడికతో నిండిపోయి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని కొందరు స్థానికులు ఆయనతో చెబుతూ మా తాతల కాలంలో ఈ బావి నీటినే ఉపయోగించే వారిమని అన్నారని అన్నారు. అలాంటి ఎన్నో గ్రామాలకు నీటిని అందించిన ఈ రాజాబావిని అధికారులు మరమ్మతులు చేసి ఈ చారిత్రాత్మక నైపుణ్యమై ఉన్న రాజా బావిని అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకొని రావాలని ఈ బావిని మంచినీటి వనరుగా చేసుకుంటే ఈ ప్రాంతంతో పాటు మండలంలో ఉన్న వివిధ ప్రాంతాలకు నీటి సమస్య ఉండదని ఆయన తెలిపారు. ఇలాంటి పురాతనమైన గొప్ప కట్టడ నిర్మాణాన్ని కాపాడి అభివృద్ధి చేసి పూర్వ వైభవంలోకి తీసుకురావాలని ఆయన కోరుతూ జూలూరుపాడు ఎంపీడీవో డి. కరుణాకర్ రెడ్డికి మెమరాండం అందించడం జరిగిందని వారు తెలిపారు.

# గోపమ్మ మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకుల సంతాపం



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు గ్రామపంచాయతీకి చెందిన రేగళ్ల గోపమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ తదితరులు గోపమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సొసైటీ చైర్మన్ చీమలపాడు బిక్షం, మాజీ ఎంపీపీ లాల్ నాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, వేల్పుల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షులు ప్రియాంక,ఆనకంటి లక్ష్మి, శీను, జోగారావు, నిమ్మటూరి కనకయ్య, మాదుగుల నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ

# ఆళ్లపల్లిలో వామపక్షాల నిరసన



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వామపక్షాల పిలుపు మేరకు బుధవారం ఆళ్లపల్లి భగత్‌సింగ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మెస్సు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు ఈసం సమ్మన్నలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులున్నప్పటికీ నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, సబ్సిడీలు పెంచాలని డిమాండ్ చేశారు. భీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో 200 మంది సంపన్నులై నాలుగు శాతం సంపద పన్ను పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, నాయకులు కుంట సహాదేవ్, రేసు సురేందర్, కే నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు, కండె రాంబాబు, నాతి దుర్గేష్, గణేష్, కొమ్మ శ్రీను, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్, డివిజన్ నాయకులు బత్తిని సత్యం, మండల నాయకులు సుభద్ర, వాగబోయిన రాంబాబు, మోకాళ్ల శేఖర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జోగ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తాం



ప్రజాపక్షం/సత్తుపల్లి: కిష్టారం సింగరేణి బాధితులకు న్యాయం జరగకుంటే, గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫిర్యాదు చేస్తామని భాజాపా నాయకులు సింగరేణి అధికారులను హెచ్చరించారు. సైలో బంకర్ శాశ్వతంగా తొలగించాలని, లేదా తమకు పునరావాసం కల్పించాలని కోరుతూ గత పది రోజులుగా కిష్టారం ఎస్సీ, బిసీ కాలనీల ప్రజలు చేస్తున్న దీక్షా శిబిరం వద్దకు భాజపా నాయకులు బుధవారం చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ లు మాట్లాడుతూ సింగరేణి వలన కిష్టారం, లంకపల్లి, జలగం నగర్, రేజర్ల, ఎన్టీఆర్ కాలనీ, వెంగళరావు నగర్ కాలనీ, చౌడారం ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని, శ్వాస కోశ, చర్మవ్యాధులతో బతుకు జీవుడా అంటూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 25 మంది వరకు ప్రాణాలు కోల్పోయారన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా సురక్షిత ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా, స్పందించిన సుధాకర్ రెడ్డి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో మాట్లాడి, సమస్యను వివరించి, తక్షణమే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు విజయ్, వసంతరావు, రెహమతుల్లా, శేషగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# జయంతి బ్రదర్స్ ఉచ్చులో బలవుతున్న అమాయకులు

-కాసులు వారికి.. కేసులు వీరికి..
-పోలీస్ కేసులతో సతమతమవుతున్న నిరుపేదలు
-పేదల ఉసురు పోసుకుంటున్న జయంతి బ్రదర్స్



(ఫైల్)


ప్రజాపక్షం/సత్తుపల్లి: అక్రమ దందాకు అలవాటు పడిన జయంతి బ్రదర్స్ కోట్లు కూడా పెడుతుంటే, వారి ఉచ్చులో పడి అమాయకులు బలవుతున్నారు. అక్రమ రేషన్ బియ్యాన్ని పేదల నుండి భారీగా కొనుగోలు చేసి కాసులు కూడా పెడుతున్న జయంతి బ్రదర్స్, కేసులు విషయంలోకి వచ్చేసరికి అమాయకులను బలి చేస్తూ, కాసులు వారికి, కేసులు వీరికి అన్న చందంగా వీరి వ్యవహారం ఉందని ప్రజాస్వామ్యవాదులు మండిపడుతున్నారు. ఇప్పటివరకు పెనుబల్లి, తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్లలో అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తూ జయంతి బ్రదర్స్ కు చెందిన వాహనాలు పట్టుబడిన వారిపై ఒక్కటంటే ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, వారి వద్ద కూలీలుగా పని చేస్తున్న పేదలపైనే కేసులు నమోదు అవుతున్నాయని బాధితుల కుటుంబ సభ్యులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు వినికిడి. ఆర్థిక పరిస్థితి, అక్షర జ్ఞానం సరిగా లేని నిరుపేదలు డబ్బు ఆశకు లొంగి అక్రమ వ్యాపారంలో తల దురుచుతున్నారని, కొందరు ముఠామేస్త్రులుగా, మరి కొందరు డ్రైవర్లుగా పని చేస్తూ తమ కడుపులు నింపుకుంటుంటే, అక్రమ వ్యాపారం చేస్తున్న వారు ఏసీ రూముల్లో కూర్చుని విలాసం ఒలకపోస్తున్నారని, అక్రమ రేషన్ బియ్యం తరలించే క్రమంలో వాహనాలు పట్టుబడితే తమకు సంబంధం లేదని, తమ వాహనాలను సదరు డ్రైవర్లకు లీజుకు ఇచ్చామంటూ తప్పించుకుంటున్నారని, కానీ లీజుకు ఇచ్చినట్లు ఎటువంటి అగ్రిమెంట్లు ఉండటం లేదని అయినా అధికారులు వారి మాటే వింటూ నిరుపేదలు, పొట్టకూటి కోసం పనిచేస్తున్న వారిపై కేసులు పెడుతుండడంతో వాయిదాలకు కోర్టుల చుట్టూ తిరగలేక నానా ఇబ్బందులు పడుతున్నారని. వాహనాలు పట్టుబడిన సమయంలో అంతా తామే చూసుకుంటామంటూ చెబుతున్న అక్రమ వ్యాపారులు కాలక్రమంలో వారిచ్చిన వాగ్దానాలను మరిచి గాలికి వదిలేస్తుండడంతో కేసుల్లో ఇరుక్కున్న వారు ఆర్థికంగా మరింత నష్టపోతున్నారని కేసులు నమోదైన వారి కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. నిరుపేదలకు డబ్బు ఆశ చూపించి అక్రమ వ్యాపారంలో దింపుతున్న జయంతి బ్రదర్స్ వారిని కేసుల్లో ఇరికించి కోర్టుల చుట్టూ తిప్పుతూ పేదల ఉసురు పోసుకుంటున్నారని ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పగటి వేళ కూలికి వెళ్ళితే 12 గంటలు పని చేయాల్సి వస్తుందని, అదే అక్రమ రేషన్ బియ్యం లోడింగ్ కి గాని, అన్ లోడింగ్ కి గాని వెళితే నాలుగు, ఐదు గంటల్లోనే పని పూర్తవడంతో పాటు పైసలు కూడా దండిగా వస్తుండటం, తెల్లవారేసరికి పని పూర్తి అవుతుండడంతో నిరుద్యోగులు, నిరుపేదలు ఈ అక్రమ వ్యాపారం చేసే వారికి ఆకర్షితులవుతూ తమ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైవర్లుగా, ముఠా సభ్యులుగా పని చేస్తున్న వారిని వదిలి వారి వెనక నుండి నడిపిస్తున్న అక్రమ వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ దేవి బాల కిరణ్ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యస్థాపన కొరకు ఛత్రపతి శివాజీ ఎంతగానో కృషి చేశారని, ఆయన రాజ్యంలో సర్వమతాలు సర్వ ప్రజలు సమానత్వంగా ఉండాలనే ఆలోచనలతో రాజ్యపాలన చేశారని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, ఓబీసీ మండల అధ్యక్షులు దూడిమెట్ల విజయ్‌కుమార్, మండల జనరల్ సెక్రటరీ తుమ్మల నాగేశ్వరరావు గౌడ్, బీజేవైఎం నాయకులు వడ్లనపు సాయి కుమార్, బత్తుల వెంకట్రావ్, బొల్లోజు వెంకటేష్, చిల్లపల్లి వెంకటేశ్వరరావు, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగళ్ల సీతారామకృష్ణ(39) అనే యువకుడు బైక్ ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. నాగళ్ల సీతారామకృష్ణ కొంత కాలంగా సత్తుపల్లి పట్టణంలో ఎల్‌జీ షోరూం నందు వృత్తి రీత్యా ఎలక్ట్రీషన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున వాకింగ్ ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో మంచు బాగా పడటంలో వెనుక నుండి వచ్చిన టూవీలర్ బైక్ బలంగా ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు కాగా, ఈ ప్రమాదంలో సంఘటన స్థలం వద్దనే తుది శ్వాస విడిచాడు. మృతుడికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోక సముద్రంలో మునిగిపోయారు. మిత్రులు శ్రేయోభిలాషులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పురోహితులకు పంచాంగాల బహూకరణ



ప్రజాపక్షం/కారేపల్లి: కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల అర్చక పురోహితులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాలను సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి బహూకరించారు. బుధవారం కారేపల్లి శివాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస శర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అర్చక పురోహితులకు పంచాంగాలు బహూకరిస్తున్న సురేందర్‌రెడ్డిని ఈసందర్భంగా పురోహితులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ, కార్యదర్శి గణపతి బోట్ల లక్ష్మీ నారాయణ శర్మ, పురోహితులు గోదావరి భువనేశ్వరి, ఈశ్వర శాస్త్రి, కొండపల్లి శ్రీనివాస్ శర్మ, భైరవభట్ల సాయిరామశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో భోగ్ బండార్ కార్యక్రమం





ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండలం కారేపల్లి గ్రామం నందు సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్‌నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనకు బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి ఆశీస్సులు తీసుకొని భోగ్‌బండార కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం, దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక భోదనలు చేసి వారి మనుగడ ఎలా సాగించాలో తెలియపరిచిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్‌ని సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని, బంజారాలు ఐక్యంగా ఉండిసేవాలాల్ మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంజారా నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్లు

**-మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో శిక్షణ**
**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండేవిధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ఆవరణలో ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇండ్లు నిర్మించే స్థలాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇండ్ల నిర్మాణం ప్రతి లబ్దిదారునికి మంచి భరోసా ఇచ్చేవిధంగా ఉండాలన్నారు. మండల ప్రజలు ఇక్కడకు వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇండ్లు ఉండాలని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి పేదవాని కల అని అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పద్దతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించేందుకు కలెక్టరేట్‌లో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఈఈ శ్రీనివాసరావు, పిఆర్ఈఈ వెంకటరెడ్డి, రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్లకు రాయితీలు.. పేదలపై భారాలా..

**- భద్రాచలాన్ని జలసమాధి చేసేందుకు పోలవరానికి మరిన్ని నిధులు**
**- ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా వామపక్షాల ఆందోళన**
**- కేంద్రంపై మండిపడ్డ నాయకులు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఎనిమిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు కమ్మగా సామాన్యులకు చేదుగా ఉందని, వారికి రాయితీలు ఇచ్చి పేదలపై భారం మోపారని వామపక్ష నాయకులు మండిపడ్డారు. ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఐ,సిపిఎం, ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఏజే రమేష్, ప్రజాపంథా జిల్లా నాయకురాలు కెచ్చల కల్పన మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులు, రైతులు, పేదల సమస్యలను ప్రక్కకు పెట్టారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రక్కనుపెట్టి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని, వాటిని రద్దుచేసే ప్రస్తావన ఎక్కడా లేకపోవడం దుర్మార్గం అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టానికి నిధుల కోతపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేయాలని పోరాటాలు చేస్తున్నప్పటికీ ఈ బడ్జెట్‌లో మచ్చుకైనా ప్రస్తావన రాలేదన్నారు. దేశమంటే మట్టికాదోయో దేశమంటే మనుష్యులు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన దేశఆర్థిక మంత్రికి పేదలు, సామాన్యులు కనిపించలేదా అని ప్రశ్నించారు. కార్పోరేట్ల కోసం రూ.10 లక్షల కోట్ల రాయితీలు కల్పించి సామాన్యులను మరో సారి తక్కువ చేసి చూశారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అయినప్పటికీ తెలంగాణ నుండి గెలిచిన 8 మంది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డిగుర్రం పండ్లు తోముతున్నారా అని మండిపడ్డారు. నిధులు రాబట్టడంలో బిజేపి ఎంపిలు ఘోరంగా వైఫల్యం చెందారని, ఇది వారి చేతగాని తననానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎంబి నర్సారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జిఎస్ శంకర్ రావు, బిబిజి తిలక్, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు, పి సంతోష్, సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ, సాధనపల్లి సతీష్, మహేష్, కుమారి, ప్రజాపంథామాస్‌లైన్ నాయకులు శివకుమార్‌తో పాటు వామపక్షాల సభ్యులు జ్యోతి, నాగరాజు, రాఘవయ్య, శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్, నారాయణ, రత్నం, రాధ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- నిరంతర విద్యుత్ అందించాలి**
**- తాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించాలి**
**- ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్ కార్డులు**
**- టెలీ కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం వాటిల్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో విద్యుత్, తాగునీరు, రైషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన, రైతుభరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియలపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి , సంబంధిత జిల్లా అధికారులు, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎంఇఓలు., ఎంసిఎస్‌లు, డిఇలు, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖాధికారులతో ఆయన టెలీకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ ప్రజల గృహ, వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులోనికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతుభరోసా దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోనికి వచ్చిందని, తహశిల్దార్లు, మండల వ్యవసాయాధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కాని భూముల మార్కింగ్ ప్రక్రయను వారంరోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియ అవసరం ఎంతుందో నివేదికలు ఇవ్వాలని, రైతులకు తగినన్ని ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలో సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్,మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చూడాలని, జిల్లాలో రైతుభరోస ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల, జిల్లా స్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కారాలు చూడాలని, ఎక్కడా సమస్యతలెత్తకుండా చూడాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, పంచాయితీ కార్యదర్శులు తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, ట్యాంకులను ప్రతీ నెల రెండు సార్లు శుభ్రం చేయాలని, పాడైన మోటార్లకు మరమ్మత్తులు చేయించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉన్నందున రేషన్ కార్డుల పంపిణీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జరుగుతుందన్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్‌లు స్థాపించేందుకు స్థల గుర్తింపి త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్‌డిఓలను కలెక్టర్ ఆదేశించారు.

# ఆర్టిసి సమ్మె నాటి కేసు కొట్టి వేత



**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** 2020 సంవత్సరంలో ఆర్టిసి కార్మికుల సమ్మె సందర్భంగా నమోదైన కేసును బుధవారం ఖమ్మం ఫస్ట్ ఎడిషన్ జడ్జ్ రజని కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ఆర్టిసి సమ్మె 55 రోజులు సాగిన సందర్భంలో మహిళా కండక్టర్ నీరజ ఖమ్మంలో తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్యకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నేతలు నీరజ మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలపై 124/2020 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కేసును కొట్టివేశారు. ఈ కేసులో సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఏఐటియుసి నాయకులు మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, తాజుద్దీన్ తదితరులు ఉన్నారు. కేసును సీనియర్ న్యాయవాదులు ఓరుగంటి శేషగిరిరావు, ఏడునూతల శ్రీనివాసరావు లు వాదించారు.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురంపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో చత్రిపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్కడి యువత సుమారు 100ద్విచక్రవాహనాలతో జాతీయ రహదారితో పాటు విధులలో జెండాలు పట్టుకొని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బియ్యాల రాజు, కోటయ్య, శ్రీకాంత్, అక్రమ్(చోటు), ఉదయ్‌కుమార్, రిషి, రోనక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించండి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని వామ పక్ష పార్టీల నాయకులు అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర బడ్జెట్‌పై వామ పక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో రహదారిపై ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు, వ్యవసాయ ఉత్పత్తులకు మొండి చేయి చూపిందని అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్‌లా లేదని కార్పొరేట్ దారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ముదిగొండ రాంబాబు, ఎస్‌కే యూసుఫ్, నరాటి రమేష్, నిమ్మల మధు, నకిరేకంటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, గోపగాని లక్ష్మి నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తేజవత్ జగ్గు, వీరు, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

# మెఫీలో ఎంపీ రఘురాంరెడ్డి పుట్టినరోజు వేడుకలు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని పెద్దతండలో గల మెఫిమానసిక దివ్యాంగులకుకేంద్రంలో ఎంపీ రఘురాంరెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్‌కార్యాలయ ఇంఛార్జ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి వారితో కలిసి కేకట్‌ను కట్ చేశారు. అలాగే ఆయన చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల భూక్య సురేష్‌నాయక్, పాలేరునియోజకవర్గ ఆత్మకమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్నచారి, ఖమ్మం జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు రాయల కృష్ణవేణి, ప్రతిభారెడ్డి, సుకన్న, పిఎస్‌ఆర్‌యూత్ అధ్యక్షులు దుంపల రవికుమార్, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, భుజంగరెడ్డి, తోల చిన్న వెంకట్‌రెడ్డి, భాస్కర్, మోహన్, సంగయ్య, వెంకటేష్, కళ్లెం శేషిరెడ్డి, నగేష్, పుల్లారావు, ఖాజామియా, వెంకట్రాములు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వాసుపత్రులను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ప్రభుత్వఆసుపత్రులను రాష్ట్రస్థాయి టాస్క్ ఫోర్స్ బృందం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మెడికల్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ టాస్కోర్స్ టీం ఖమ్మం జిల్లా శశి, అసోసియేట్ ప్రొఫెసర్ టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు పీహెచ్సీ మరియు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సలహాలు సూచనలు చేస్తూ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, సాధారణ కానుపులు పెంచాలని, ఆసుపత్రి సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని, ఫార్మసీ మరియు వ్యాక్షన్, నిల్వలను గదులను పూర్తిస్థాయిలో పరిశీలించారు. డాక్టర్స్ డుమ్మా కొడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సీతారాం, వైద్య విధాన పరిషత్ కల్లూరు కేంద్రం అధికారి రమేష్, పిహెచ్సి అధికారి నవ్యకాంత్ మౌనిక, శృతి, వైద్యులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

**డాక్టర్ కాపా మురళీకృష్ణ**




**ప్రజాపక్షం/వైరా:** విద్యతోనే బంగారు భవిష్యత్తు అని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం ఖానాపురం గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర రావు చొరవతో ధాతలు లయన్స్ సభ్యులు కొణతాలపల్లి వేణు, షేక్ లాల్‌మహ్మద్, మరికొంతమంది ధాతలు ద్వారా పాఠశాలకు రూ.20వేలు విలువైన వాటర్ కూలర్‌ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేది చదువు మాత్రమేనని అది నలుగురు ఉపయోగపడినప్పుడే సార్థకత అవుతుందని ఆయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తప్పక వర్తిస్తుందని పిల్లలందరూ శ్రద్ధగా ఇష్టపడి చదివి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. సూరీడు కంటే ఎవరు ముందు నిద్రలేచి చదువుతారో వారి విజయం సాధిస్తారని, ఓటమి గురించి ఆలోచించకుండా గెలుపు పరిగెత్తాలని అన్నారు. పిల్లలందరూ గెలుపే లక్ష్యంగా చదవాలని సూచించారు. వైరా మండలంలో అనేక పాఠశాలలకు 25 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏదైనా సమిష్టి కృషితో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమి లేదని ఆయన అన్నారు. ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు విద్యాబోధన నేర్పిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, సెక్రటరీ అబ్బూరి రమేష్,కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ అడ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, వై.బుచ్చిరామారావు, ఉపాధ్యాయులు జరీనా, రాము, మౌనిక, మల్లికార్జున్‌రావు, పర్వీన, షేక్ మైసూర్, స్థానిక గ్రామ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛందంగా పిల్లలకు విద్యాబోధన నేర్పుతున్న ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు.

## కొప్పురావూరి పురుషోత్తం జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** కళాశాలలో వైరాకి చెందిన కీర్తిశేషులు కొప్పురావూరి పురుషోత్తం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వాడుకలో లేని త్రాగునీటి వాటర్ ట్యాంక్‌ను బుధవారం నూతన హంగులతో ఏర్పాటు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పునరుద్ధరించిన వాటర్ ట్యాంక్‌ను స్వర్గీయ కొప్పురావూరి పురుషోత్తం కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కీర్తిశేషులు కొప్పురావూరి పురుషోత్తం రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన భార్య లక్ష్మీ, కుమారుడు రఘువీర్ వారి కుమార్తెలు విద్యార్థులకి ఎంతో ఉపయోగపడే వాటర్ ట్యాంక్ పునరుద్ధరుణకు ఎంతో ఖర్చు చేసి విద్యార్థులకు అందుబాటులో తేవడం చాలా మంచి పని తెలుపుతూ ధాతృత్వాన్ని మించిన ఆనందం ఏది లేదని తెలిపారు. అనంతరం కొప్పురావూరి రఘువీర్ మాట్లాడుతూ మా తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మా వంతు సహాయం అందించాలని ఉద్దేశ్యంతో త్రాగునీటి వాటర్ ట్యాంకు పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీర్తిశేషులు పురుషోత్తం భార్య లక్ష్మీ, కుమారుడు రఘువీర్ మాట్లాడుతూ తమ కుటుంబం కష్టపడి పైకి వచ్చిందని, వారి నాన్న ఈ కళాశాలలోనే చదువుకోవడం జరిగిందని, కళాశాల విద్యార్థులకు పురుషోత్తం పేరు మీద వాటర్ ట్యాంకు పునరుద్ధరణ కార్యక్రమం చేయడం తమకు కూడా ఆనందంగా ఉందని తెలుపుతూ భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఎంపి రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గరిడేపల్లి కిషోర్ మాట్లాడుతూ ఎంపి రఘురామిరెడ్డి నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువజన కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ రాహుల్‌గాంధి ఆశయ సాధనకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరారు. ఎక్కడా లేని విధంగా బిసి కులగణన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనాథ్, దేవళ్ల సాయికిరణ్, ఎడ్ల జగదీష్, మోర్ శ్రీకాంత్, కన్నెగంటి శ్రీకాంత్, బత్తుల సాయి, కనపర్తి నోవెల్, చల్లా ఉదయ్, దుగ్గిరాల ప్రేమ్, వేముల కార్తీక్, భూక్యా బాలు, బానోతు తేజ, మొరు సాగర్, బానోతు శ్రీనివాస్, కొమ్ము సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను సందర్శించిన ఏవో వాణి



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో వరి పొలాలను కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ, ప్రస్తుతం వరి ఈనే దశలో ఉందని , అక్కడక్కడా అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగును గమనించడం జరిగిందని తెలిపారు. కాండం తొలిచే పురుగు అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయి. ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే తక్కువ, నత్రజనికి సంబంధించిన ఎరువులను మోతాదుకు మించి వాడటం ఈ పురుగు ఉధృతికి అనుకూలమైన పరిస్థితులు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో, ఈ పురుగు ఎక్కువగా ఆశించే అవకాశముంటుంది. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు లేదా లింగాకర్షక బుట్టలలో వారానికి బుట్టకు 25 30 మగ రెక్కల పురుగులు గమనించిప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఉధృతిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలి. వరిలో అగ్గితెగులు గమనించినట్లయితే ట్రిసైక్లోజోల్ మందును పిచికారి చేయాలనీ తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని గమనించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య రైతులు పాల్గొన్నారు.

## 22న న్యాయవాదులకు అవగాహన తరగతులు

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో ఈనెల 22న న్యాయవాదులకు కృత్రిమ మేధస్సు, క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ అనే అంశాలపై అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు లు తెలిపారు. డిపిఆర్‌సి భవనంలో ఉదయం 10 గంటలకు ఈ అవగాహన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. పైన పేర్కొన్న అంశాలను బోధించడానికి ప్రముఖ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి, బెక్కం భగత్‌సేన్ హాజరవుతారని వారు తెలిపారు.

## వరద బాధితులకు కుట్టు మిషన్లు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మున్నేరు వరద ముంపు బాధితులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ సారధ్యంలో నిర్మాణ్ ఫౌండేషన్, హెచ్ఎస్‌బిసి ఐటి వింగ్ ఆర్థిక సహకారంతో బుధవారం బైపాస్ రోడ్డు నందు గల కృష్ణా ఫంక్షన్ హాల్‌లో మున్నేరు వరద ముంపు బాధితులకు ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు చేతుల మీదుగా 200 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, నాళం సతీష్, అస్రీఫ్, దొబ్బల సురేష్, అబ్దుల్ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి స్థల దానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ దేవాలయం సమీపంలో గల పురాతన ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణానికి వైరాకు చెందిన సూర్యదేవర వెంకటకృష్ణారావు ఆయన సోదరులు శ్రీమంత్ వారి పొలంలోని సుమారు 700 గజాల స్థలం ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణానికి స్థలాన్ని దానం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుకొండ నరేష్‌గౌడ్, బండారి తిరుపతిరావు, ఓర్సు శ్రీను, మాచర్ల శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎంపి రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలను వైరా మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో కాంగ్రేస్ నాయకులు దార్న రాజశేఖర్, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, పోలా శ్రీనివాస్, దార్న వెంకటేశ్వరరావు, బండారి తిరుపతిరావు, తురక చిన్న రాములు, వెంకట్, దేవిశెట్టి సైదులు, భాస్కర్‌రావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానాన్ని టాటూ రూపంలో గుండెలపై వేయించుకున్న యువకుడు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన యువకుడు కడారి లవ్‌కుమార్ తానెంతగానో అభిమానించే నాయకుడైన వైరా పట్టణ కాంగ్రెస్ నాయకుడు దార్న రాజశేఖర్ ఫోటను తన గుండెల మీద టాటూరూంలో వేయించుకొని తన యొక్క అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ విషయం తెలిసిన వైరా పట్టణ కాంగ్రెస్ నాయకుడు దార్న రాజశేఖర్ అభిమానం ఉంటే ఉండొచ్చు కాని ఈ విధమైన అభిమానం చూపించవద్దని ఎప్పుడూ మనమంతా ఒక కుటుంబ సభ్యుల్లా ఉండాలని ఆ యువకుడికి సూచించాడు. అదేవిధంగా ఎవరు ఈ విధంగా చేయవద్దని మనందరి మధ్య ఒక స్నేహ సంబంధం కొనసగాలని తప్ప ఈ రూపంలో టాటూలు వేయించుకోవద్దని అన్నాడు. టాటూ వేయించుకున్న యువకుడు రవికుమార్ మాట్లాడుతూ ఆపద వస్తే అండగా ఉంటాడు. ఎంతో ఆప్యాయతగా మందలిస్తాడు. కష్టసుఖాలు తెలుసుకుంటాడు. అలాంటి వ్యక్తి ఎప్పుడూ మా గుండెల్లో నిలిచిపోతాడని అందుకే టాటూ వేయించుకున్నాము. ఆయనకు రాజకీయంగా మరెన్నో పదవులు రావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నాడు.

## రజియాను పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని మసీదు రోడ్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయ మహిళా విభాగం నాయకురాలు షేక్ రజియా ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ బుధవారం రజియా నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ రిపోర్టులను పరిశీలించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. దిగులు చెందాల్సిన అవసరం లేదని మేమంతా ఉన్నామని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఎంఎల్‌ఏ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ కమల్ పాషా,కాంగ్రెస్ నాయకులు దూదిపాళ్ళ రాంబాబు, మానుకోట ప్రసాద్, విరివాడ నాగభూషణం, టోపీ శ్రీను, షేక్ రఫీ, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో కనిపించని కార్యదర్శులు




**-11 గంటలకు కార్యాలయానికి..**
**మధ్యాహ్నం ఒంటిగంటకు తిరిగి ఇంటికి**
**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్యదర్శులు**
**-ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా,**
**దర్శనమిస్తున్న జెండాలు, స్తూపాలు**






**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గ తిరుమలాయపాలెం మండలంలో పంచాయతీ కార్యదర్శులు తమ విధుల పట్ల నిర్ల క్ష్యంగా ఉంటూ మొక్కుబడిగా కొలువులు చేస్తున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిపిఓ పర్యవేక్షణ లేకపోవడం పంచా యతీ కార్యదర్శులు సమయపాలన లేకుండా ఇష్టానుసారం విధు లకు వస్తున్నారు.మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలు అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్లు సైడ్ కాల్వలు బీటీ రోడ్లు నిర్మించేం దుకు పాటుపడుతుంటే పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యానికి గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది. మండలంలోని అజ్మీర తండా, హైదర్ సాయిపేట, గోల్ తండా, బచ్చోడు తండా, మేకల తండా శుద్ధ వాగు తండా ఏనుకుంట తండా, మంగళ బండ తండా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారం గ్రామ పంచా యతీలకు వస్తు ప్రభుత్వ లక్ష్యాలను నీరు వస్తున్నారు. గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం ఉదయం గ్రామపంచాయతీ కి వెళ్తే పంచాయతీ కార్యాలయాలకు తాళాలు తీయపోవటంతో ప్రజలు నిరాశతో వెళ్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ఉదయం 11 వరకు పంచాయతీ కార్యదర్శి రాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు. వచ్చిన కార్యదర్శులు కూడా మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. గ్రామాలలో కనీసం కార్యదర్శులు తడి చెత్త పొడి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వారాల తరబడి ఊళ్లో తిరగడమే మానేసింది. గ్రామాల్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాకాసి తండాలో మంచి నీటి కోసం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దోమల నివారణకు దోమల మందు వీధుల్లో ఫాగింగ్ చేయట్లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. దీనంతటికీ కార్యదర్శులు సమయపాలన లేకుండా విధులకు వస్తున్న మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇష్టాను సారం విధులకు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కొన్ని గ్రామపంచాయతీలో వివిధ పార్టీ స్థూపాలు పార్టీ జెండాలు ప్రభుత్వ అభివృద్ధి శిలాఫల కాలు నేరుగా దర్శనమిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు అధికారులకు పదేపదే ప్రజ లకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిం చేందుకు కృషి చేయాలని చెప్తుంటే పంచాయతీ కార్యదర్శులు నిర్ల క్ష్యంగా ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో మిగిలిపోయిన వారిని వివిధ ప్రాంతాల్లో ఉన్న వారిని రీ సర్వే చేయమని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పంచాయతీ కార్యద ర్శులు ఏ గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పించలేదు నిర్లక్ష్య కార్యదర్శిలపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చర్యలు తీసుకో వాలని వారు కోరుతున్నారు.

# వైభవంగా రెక్కల రామక్క జాతర

**-ఇల్లందు శాసన సభ్యులు**
**కోరం కనకయ్య**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో కొమరం వంశస్తుల ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర ఈనెల 18 నుండి మొదలైంది. బుధవారం రెండో రోజు జాత రకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య హాజరై శ్రీ రెక్కల రామక్క అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం జాతర కార్యక్రమాలను దగ్గరుండి చూసుకున్నారు. జాతరలో తోటి వంశస్థులతో నృత్యం చేశారు. రెండు రోజు జాతరలో కొమరం వంశీయులతో పాటు చుట్టు పక్కల గ్రామాల, మండలాల, ఇతర జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. జాతర సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి వాలీబాల్ టోర్నమెంట్‌లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈసందర్భంగా నేడు జరిగే నిండు జాతరకు అందరు ఆహ్వాని తులే అని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్ర సాదాలు స్వీకరించి ఆ అమ్మవారి అను గ్రహం పొందాలని వంశీయులు తెలిపారు. కొమరం వంశీయులు మాజీ జెడ్‌పిటిసి కొమరం, కాంట్రాక్టర్ కొమరం రామ్మూర్తి, హనుమంతరావు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సత్యనారాయణ, కొమరం రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, మాజీ సర్పంచులు కొమరం శంకర్‌బాబు, కొమరం నరసింహారావు, కాంతా రావు, రఘుపతి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీటిని అందించాలి

**-సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా పకడ్బందీ ప్రణాళిక చేపట్టి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధి కారులతో సాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. హెడ్ ఎండ్‌లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతులకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారు లకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగా హన కల్పించాలని కోరారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖాధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్క రించేవిధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని సైన్టిఫిక్‌గా నీటిని కేటాయించాలన్నారు. సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తు తాయో ముందుగా అనలైజ్ చేసి అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖలు జాయింట్ టీమ్‌లుగా ఏర్పడి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గ్రామాల వారీగా టీముల ఏర్పాటు చేయాలన్నారు. నీటి విడుదల షెడ్యూల్ రూపొందిం చాలని, ఏ గ్రామం, ఏ ప్రాంతానికి ఎప్పుడు నీటి విడుదల చేసేవి ముందస్తుగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధి కారులు నీటి పారుదల ఇంజనీర్లతో టచ్‌లో ఉండాలన్నారు. ఏ ఒక్క రైతు సాగునీటి విషయమై ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికా రిణి ఎ. పద్మశ్రీ, ఇరిగేషన్ ఎస్‌ఈ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని ఆన్‌లైన్ మోసాలు

**-బెట్టింగుకు యువకుని బలి -ఆన్‌లైన్ మోసాలపై మరొకరి ఫిర్యాదు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆన్‌లైన్ మోసాలు ఆగడం లేదు. చట్టరీత్యా ఎన్ని చర్యలు తీసు కున్నప్పటికీ ఏదో ఒక రకంగా మోసం చేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తూనే ఉన్నారు. ఖమ్మం నగరం లోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన అజీదుద్దీన్ అనే యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో తీవ్రంగా నష్ట పోయి ఉరేసుకుని సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అజీదుద్దీన్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహించి రూ. 20లక్షల వరకు నష్ట పోయాడు. గతంలో ఒక సారి నష్టపోగా తండ్రి కొంత మేర చెల్లించాడు. ఆ తర్వాత తిరిగి అప్పులు చేయడంతో ఒత్తిడి పెరిగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఖమ్మం నగరం ఇందిరా నగర్‌లో నివాసం ఉండే పి. రామిరెడ్డి అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో లోన్ ఇప్పిస్తామని నమ్మబలకడంతో పలు దఫాలుగా వివిధ కంపెనీల పేరుతో ఎనిమిది లక్షల వరకు చెల్లించాడు. తీరా రుణం రాకపోగా తాను ఇచ్చిన డబ్బు కూడా తిరిగి వచ్చేపరిస్థితి లేకపోవడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ పోలీసులతో పాటు ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశాడు.

# విశ్రాంత ఉద్యోగులు ఒత్తిడికి దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ఖమ్మం :** విశ్రాంత ఉద్యోగులు ఒత్తి డికి దూరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంక టనారాయణ తెలిపారు. బుధవారం స్తంభాద్రి ఆసుపత్రిలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ మానవ శరీరంలో అత్యంత ప్రధానమైన అవయవం గుండె అని గుండెపై మన జీవనశైలి, అలవాట్ల ప్రభావం ఉంటుందన్నారు. మధు మేహం, రక్తపోటు, అధిక బరువును తగ్గించుకోవాలని ఆయన సూచించారు. మద్యపానం సేవిం చరాదని కనీసం ఒక అరగంట పాటు నడవడం మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ అధికారులు జే. నర్సింహారెడ్డి, పుల్లయ్య, వెంకట నారాయణ, సుబ్బారావు, గౌస్‌పాషా, వై. బోగే శ్వరరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పన్నులు వసూలు పరిశీలన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న ఇంటి పన్నుల వసూలు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం వైరా మున్సి పాల్ కమీషనర్ చింతా వేణు పలు వార్డుల్లో పర్య టించి టాక్స్ వసూలు కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాల్ టాక్స్ చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి చేయూతను అందించాలని అన్నారు. ఇప్పటికే ప్రతి వార్డులో మున్సిపాల్ సిబ్బంది సంబంధిత అధికారులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డోర్ టు డోర్ ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో పన్నులు చెల్లించేందుకు భాగస్వాములు కావాలని కమీషనర్ వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మువ్వా కార్యాలయంలో ఎంపీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా అభిమానులు కేక్ కట్ చేసి ఎంపీ రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టా ప్రసాద్, కొత్తూరు కోటేశ్వ రరావు, కాల్నేని రాజేష్ , అల్లాడి రాంబాబు, పొంగులేటి, మువ్వా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ని గెలపించండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం జాక్టో బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ని గెలిపించాలని ఎస్‌టియు స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి కోరారు. బుధ వారం తల్లాడ మండల కేంద్రంలో నిర్వహిం చిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యలపై ప్రాతినిధ్యం జరగడం లేదని, ఫలితంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపకులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు పూల రవీందర్‌కి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరి ష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.కరామత్‌అలీ, చిరంజీవిలు, ఉషశ్రీ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.